# సూర్య
## ఎన్టీఆర్ - కృష్ణా

మంగళవారం 23 ఏప్రిల్ 2024 పేజీలు 8


## స్కూల్ బస్, బైక్ ని ఢీకొన్న ఘటనలో
# ఇద్దరు మృతి

పెనుగంచిప్రోలు, ఏప్రిల్ 22, మేజర్ న్యూస్: పెనుగంచిప్రోలు మండలం నవాబుపేట గ్రామంలో శివాలయంలో సమీపంలో ప్రైవేట్ స్కూల్ బస్సు, మోటార్ సైకిల్ ను మహిళ అక్కడికక్కడే మృతిచెందగా, చిన్నారితో సహా మరో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి వీరిని హుటా హుటిన నందిగామ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వీరందరూ చందర్లపాడు మండలం కోనాయిపాలెం కు చెందిన వనపర్తి సురేష్, భార్య అంజమ్మ, కుమార్తె లాస్య తల్లి ఆదిలక్ష్మి లు గా గుర్తించారు. ఘటనా స్థలంలోనే ఆదిలక్ష్మి మృతి చెందగా తీవ్ర గాయాలైన సురేష్ అతని భార్య కుమార్తెలను నందిగామ ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రధమ చికిత్స అనంతరం మెరుగైన చికిత్స కోసం విజయవాడ తరలించారు. సురేష్ విజయవాడ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. కుమార్తె లాస్య, భార్య అంజమ్మలు విజయవాడ ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. పెనుగంచిప్రోలు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఎమ్మెల్యేగా నేను జూన్ 4 తర్వాత
# ప్రమాణస్వీకారం చెయ్యడం ఖాయం

- డోకిపర్రు ప్రజల నీరాజనాలతో తడిసి ముద్దయిన ఎమ్మెల్యే నాని
- ఆకాశమే హద్దుగా వివిధ రూపాల్లో ఎమ్మెల్యే నానిపై తమకున్న అభిమానాన్ని చాటుకున్న పార్టీ శ్రేణులు,ప్రజానీకం
- ప్రజలకు మంచి చేయడంలో రాజి లేకుండా కృషి చేస్తా

గుడివాడ, మేజర్ న్యూస్: ఎమ్మెల్యే కొడాలి నాని 26వరోజు ఎన్నికల ప్రచారం ఘనంగా జరిగింది. గుడ్లవల్లేరు మండలం డోకిపర్రు గ్రామంలో ఎమ్మెల్యే నాని సోమవారం ఎన్నికల ప్రచారాన్ని చేపట్టారు. ఎన్నికల ప్రచారంలో



పాల్గొనేందుకు వచ్చిన ఎమ్మెల్యే కొడాలి నానికు గజ మాలలతో వైఎస్ఆర్సిపి నాయకులు ఘన స్వాగతం పలికారు.గ్రామంలో ప్రవేశిస్తుండగా కొబ్బరి కాయలు కొడుతూ అభిమానులు.... గ్రామస్తులు తమ అభిమానాన్ని చాటు కున్నారు. తొలుత డోకిపర్రు పంచాయతీ పరిధిలోని తరువాయి 2లో..

## అమరావతి అనేది ఒక
# పెద్ద స్కాం

**బెజవాడ వైసీపీ ఎంపీ అభ్యర్థి కేశినేని నాని**

విజయవాడ:విజయవాడ వన్ టౌన్ వినాయకుడి గుడి దగ్గర నుంచి కేశినేని నాని, భారీ ర్యాలీతో బందర్ రోడ్డు కలెక్టర్ ఆఫీస్ విజయవాడ ఎంపీ అభ్యర్థిగా కేశినేని నాని నామినేషన్ వేశారు. అనంతరం, బెజవాడ వైసీపీ అభ్యర్థి ఎంపీ కేశి నేని నాని, మీడియాతో, మాట్లా డుతూ చంద్రబాబు కంటే 3,రెట్లు జగన్ అభివృద్ధి చేశారు.జగన్ హయంలో రాష్ట్ర ప్రజల స్థూల ఆదాయం పెరిగింది. బెజవాడలో పార్లమెంట్. పరిధి లో ఏడు అసెంబ్లీ సీట్లు,ఎంపీ సీటు వైసీపీ భారీ మెజార్టీతో గెలుస్తుంది.

బెజవాడకు చంద్రబాబు 100 కోట్లు కూడా అభివృద్ధి కోసం ఇవ్వ లేదు.అమరావతిని రియల్ ఎస్టేట్ గా మార్చి అమ్ముకోవటం కోసం విజయవాడ, గుంటూరు లను చంద్ర బాబు నాశనం చేశారు. జిల్లాల్లో గ్రీన్ బెల్ట్ పెట్టీ ప్రజలను చంద్రబాబు మోసం చేశాడు.అమరావతి రియల్ ఎస్టేట్ సంస్థ. తరువాయి 2లో..

## నందిగామ ప్రజలు వేధింపుల నుంచి
# విముక్తి కోరుతున్నారు!

- కేశినేని శివనాథ్
- భారీగా తంగిరాల సౌమ్య నామినేషన్ ర్యాలీ
- నామినేషన్ దాఖలు చేసిన తంగిరాల సౌమ్య
- ముఖ్యఅతిథిగా పాల్గొన్న కేశినేని శివనాథ్
- ర్యాలీ లో పాల్గొన్న నెట్టెం రఘురామ్, దేవినేని ఉమ
- మొండి తోక బ్రదర్స్ కి "ఛీ"..సౌమ్య కి "జై" ఉప్పొంగిన ఉత్సాహం..
- కదంతొక్కిన మహిళ లోకం

నందిగామ: దోచుకోవడం, దాచుకోవడమే ధ్యేయంగా వేధిస్తున్న మొండితోక బ్రదర్స్ నుంచి విముక్తి కోరుకుంటున్నారు. అందుకోసం వారికి ఓటుతో బుద్ధి చెప్పి బి.జె.పి, జనసే న బలపర్చిన టి.డి.పి ఎమ్మెల్యే అభ్యర్థి తంగిరాల సౌమ్య ను భారీ మెజార్టీ తో గెలిపించేందుకు సిద్దం గా ఉన్నారని టి.డి.పి విజయవాడ పార్లమెంట్ అభ్యర్థి కేశినేని శివనాథ్ అన్నారు. నందిగామ పట్టణంలో జరిగిన తంగిరాల సౌమ్య నామినేషన్ కార్యక్రమంలో కేశినేని శివ నాథ్ ముఖ్యఅతిథిగా మాజీ మంత్రి దేవినేని ఉమాతో కలిసి పాల్గొన్నారు. నందిగామ టి.డి.పి పట్టణ పార్టీ కార్యాలయం నుంచి వేలాది మంది కార్యకర్తలతో సోమవారం తంగిరాల సౌమ్య నామినేషన్



ర్యాలీగా వెళ్లి నామినేషన్ దాఖలు చేశారు. చైతన్య రథం పై సౌమ్య తో పాటు , కేశినేని శివ నాథ్, మాజీ మంత్రి రాష్ట్ర అసెంబ్లీ పార్లమెంట్ ఎన్నికల సమన్వకర్త దేవినేని ఉమామహేశ్వర రావు ,జిల్లా పార్టీ అధ్యక్షుడు నెట్టెం రఘురామ్ ప్రజలకు అభివాదం చేస్తూ కార్యకర్తలలో ఉత్సాహం నింపారు. ఈ సందర్భంగా కేశినేని శివ నాథ్ మాట్లాడుతూ మొండితోక బ్రదర్స్ గత ఐదేళ్లుగా నందిగామలో ఎవ్వర్ని వదిలిపెట్టలేదు..అందరి దగ్గర డబ్బులు వసూలు చేసి వసూల్ బ్రదర్స్ గా తయార య్యారన్నరు. వీరి ఆగడాలు,జగన్ మోసాలు భరించలేక నందిగామ వైసిపి నాయకులు, కార్యకర్తలు టి.డి.పి లోకి వచ్చేస్తున్నా రని, గత తరువాయి 2లో..

# అమరావతి నిర్మాణం అడ్డుకున్న 'జగన్'

- –టి.డి.పి ఎం.పి అభ్యర్థి కేశినేని శివ నాథ్
- –భారీగా వసంత కృష్ణ ప్రసాద్ నామినేషన్ ర్యాలీ
- –నామినేషన్ దాఖలు చేసిన వసంత కృష్ణ ప్రసాద్
- –ర్యాలీలో పాల్గొన్న కేశినేని శివ నాథ్, దేవినేని ఉమ

మైలవరం: ఆంధ్ర రాష్ట్ర ప్రజల కలల రాజధాని అమరావతి నిర్మాణం అడ్డుకుని ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిని నిలిపివేశాడు. అమరావతి రాజధాని గా



ఉండాలంటే చంద్రబాబు ముఖ్య మంత్రి గా అధికారంలోకి రావాలన్నారు. బిజెపి జనసేన బలపరిచిన టిడిపి మైలవరం నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి వసంత కృష్ణ ప్రసాద్ సోమవారం వేలాది మంది కార్యకర్తలతో ర్యాలీ గా ఇబ్రహీంపట్నం రింగ్ సెంటర్ నుంచి కొండపల్లి, తరువాయి 2లో..

## కృష్ణాజిల్లాలో 10వ తరగతిలో
# 90.05 శాతం ఉత్తీర్ణత

మచిలీపట్నం, మేజర్న్యూస్ : 2024 మార్చిలో జరిగిన పదవ తరగతి పరీక్షల్లో కృష్ణాజిల్లాలో 90.05 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించడం పట్ల జిల్లా కలెక్టర్ డి కే బాలాజీ విద్యాశాఖ అధికారులను అభినందించారు.



ప్రభుత్వం సోమవారం పదవ తరగతి ఫలితాలు విడుదల చేసింది. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి తాహరా సుల్తానా, ఉప విద్య శాఖ అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ ను వారి క్యాంపు కార్యాలయంలో (కలెక్టర్ బంగ్లా)కలిసి 10వ తరగతి ఫలితాలలో కృష్ణాజిల్లా విద్యార్థులు 90.05 ఉత్తీర్ణత సాధించారని, గత ఏడాది కంటే 15.38 శాతం అధికమని, పరీక్షలకు హాజరైన విద్యార్థులు, ఉత్తీర్ణత సాధించిన వారు, ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థుల వివరాలు జిల్లా కలెక్టర్కు వివరించారు. 10 తరగతి విద్యార్థులకు "స్ఫూర్తి" మెటీరియల్ తయారు తరువాయి 2లో..

# గద్దె ఎమ్మెల్యే గా హ్యాట్రిక్ సాధించడం ఖాయం!

- –రాష్ట్రంలో ఎన్.డి.యే అభ్యర్థుల గెలుపుని ఎవరు ఆపలేరు
- –టి.డి.పి. ఎం.పి. అభ్యర్థి కేశినేని శివనాథ్
- –భారీగా గద్దె రామ్మోహన్ నామినేషన్ ర్యాలీ
- –గద్దె ఇంట పూజ కార్యక్రమాల్లో పాల్గొన్న శివ నాథ్

విజయవాడ: తూర్పు నియోజకవర్గంలో ప్రత్యర్థులు ఎన్ని కుయుక్తులు, పన్నాగాలు పన్నినా బి.జె.పి,జనసేన బలపర్చిన టి.డి.పి తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి గద్దె రామ్మోహన్ గెలుపు ఎవ్వరు ఆపలేరని,



భారీ మెజార్టీ తో హ్యాట్రిక్ విజయం సాధిస్తారని బి.జె.పి., జనసేన బలపర్చిన టి.డి.పి. విజయవాడ పార్లమెంట్ అభ్యర్థి కేశినేని శివనాథ్ అన్నారు. గద్దె రామ్మోహన్ నామినేషన్ మహోత్సవ కార్యక్రమం సందర్భంగా ఆయన ఇంట జరిగిన పూజ కార్యక్రమాల్లో సోమవారం తరువాయి 2లో..

(మొదటిపేజీ తరువాయి)

## ప్రమాణస్వీకారం చెయ్యడం ఖాయం

పొన్నగంటి గూడెం శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం వద్ద ఎమ్మెల్యే కొడాలి నాని వైసీపీ శ్రేణులు.... గ్రామస్తులు అపూర్వ స్వాగతం పలికారు. అనంతరం పార్టీ శ్రేణులు.... స్థానికులతో కలిసి ఐదేళ్ల వైసీపీ పాలనలో గుడివాడ మరియు రాష్ట్ర అభివృద్ధికి..... ప్రజల మంచి కోసం సీఎం జగన్ చేసిన మంచి పనులను వివరిస్తూ.... రాబోయే ఐదేళ్లలో సీఎం జగన్ ప్రభుత్వం చేసే కార్యక్రమాలను ప్రజానీకానికి తెలియజేస్తూ ఎమ్మెల్యే నాని గడపగడపకు ప్రచారాన్ని నిర్వహించారు. ప్రజలకు అభివాదాలు చేస్తూ ప్రచారాన్ని నిర్వహిస్తున్న ఎమ్మెల్యే కొడాలి నానికు, అడుగడుగునా మంగళ హారతులతో మహిళా సోదరీమణులు స్వాగతం పలుకగా,పూల మాలలతో ప్రజలు సత్కరించారు. ప్రచారంలో భాగంగా వార్డులోని దేవాలయాల్లో పూజా కార్యక్రమాలు నిర్వహించిన ఎమ్మెల్యే కొడాలి నాని.... క్రైస్తవ చర్చిల్లో నిర్వహించిన ప్రార్థనల్లో పాల్గొన్నారు. డోకిపర్రు గ్రామంలోని పవిత్ర జెండాలు చెట్టు వద్ద ఎమ్మెల్యే కొడాలి నాని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. వైసిపి ప్రభుత్వం చేసిన మంచిని..... ఎమ్మెల్యే నాని చేసిన వ్యక్తిగత సహాయాన్ని గుర్తు చేసుకుంటు స్థానిక ప్రజానీకం ఎమ్మెల్యే కొడాలి నానికు వివిధ రూపాల్లో తమ కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు. వివిధ వర్గాల ప్రజానీకంతో మమేకమవుతు ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే నానీకు పూల వర్షాలు కురిపిస్తూ గజమాలలు వేస్తూ పార్టీ నాయకులు... అభిమానులు ఎమ్మెల్యే కొడాలి నానిపై తమకు ఉన్న అభిమానాన్ని చాటుకుంటున్నారు. పలుచోట్ల ఆయా ప్రాంతాల పెద్దలు....నాయకులు... అభిమానులు.... ప్రజలు.... ఎమ్మెల్యే కొడాలి నానిను తమ ఇళ్లలోకి ఆహ్వానిస్తూ ఆత్మీయ ఆతిథ్యం ఇవ్వడమే కాక..... వివిధ రూపాల్లో ఆత్మీయ సత్కారాలు చేస్తున్నారు. ప్రచారం ఆసాంతం తీన్మార్ డప్పుల మధ్య.... టపాసులు కాలుస్తూ స్థానిక యువత ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొడాలి నాని మాట్లాడుతూ నియోజకవర్గం గురించి అవగాహన లేని వ్యక్తులు తనపై ఆరోపణలు చేస్తున్నారని..... ప్రతిపక్షాల కళ్లకు ఇక్కడ జరిగిన అభివృద్ధి కనిపించడం లేదా అని ఎమ్మెల్యే నాని ప్రశ్నించారు. ఎక్కడకు వెళ్లిన బూటకపు హామీలతో చంద్రబాబు, ప్రజలను మోసం చేస్తున్నారన్నారు. 2014 ఎన్నికల్లో ఇచ్చిన రుణమాఫీ....ఇతర హామీలను ఎందుకు అమలు చేయలేదని ప్రశ్నించారు. నిన్నటి వరకు జగన్ అందిస్తున్న సంక్షేమ పథకాలతో రాష్ట్రం మరో శ్రీలంక అవుతుందని విమర్శించిన చంద్రబాబు.. ఇప్పుడు అవే హామీలను ఎన్నికల తాయిలాలుగా ప్రకటిస్తున్నారన్నారు. మరి ఆ హామీలను చంద్రబాబు అమలు చేస్తే రాష్ట్రం సింగపూర్ అవుతుందా అని కొడాలి నాని మండిపడ్డారు . చంద్రబాబు పాలనకు, జగన్ పాలనకు తేడా చూసి ప్రజలు వివేకంతో ఆలోచించి ఓటు వేయాలని కోరారు. తమ పాలనలో మంచి జరిగిందని భావిస్తే తమకు మద్దతు ఇవ్వాలన్నారు.ఐదేళ్లలో జరిగిన మంచిని చూసి ప్రజలందరూ అభివృద్ధికి అండగా నిలవాలని.. సంక్షేమ ప్రభుత్వ విజయానికి సారథులుగా ఉండాలని కొడాలి నాని పిలుపునిచ్చారు.రానున్న ఎన్నికల్లో ప్రతి ఒక్కరు తమ రెండు ఓట్లను ఫ్యాన్ గుర్తు పై నొక్కి ఎమ్మెల్యేగా నన్ను ఎంపీగా సింహాద్రి చంద్రశేఖర్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని కొడాలి నాని విజ్ఞప్తి చేశారు. ఎన్నికల ప్రచారంలో గుడివాడ నియోజకవర్గ పరిధిలో గుడివాడ టౌన్, రూరల్, , గుడ్లవల్లేరు మండలాల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, అనుబంధ విభాగాల నాయకులు, కొడాలి నాని అభిమానులు, పెద్ద సంఖ్యలో ప్రజానీకం పాల్గొన్నారు.

## విముక్తి కోరుతున్నారు!

పదిరోజులుగా ఈ చేరికలు జరుగుతున్నాయని చెప్పారు . నందిగామ లో సౌమ్య గెలుపు ఎప్పుడో ఖాయం అయ్యిందని ...భారీ మెజార్టీ తో విజయం సాధిస్తారన్నారు.

ఈ కార్యక్రమం లో పట్టణ అధ్యక్షుడు ఏచూరి రాము, కంచికచర్ల మండల పార్టీ అధ్యక్షుడు కోగంటి బాబు, వీర్లపాడు మండల పార్టీ అధ్యక్షుడు కొంద్ర గుంట శ్రీను, నందిగామ మండల పార్టీ అధ్యక్షుడు వీరంకి వీరాస్వామి, చందర్లపాడు మండల పార్టీ అధ్యక్షుడు మేకల సుధాకర్, తెలుగు దేశం సీనియర్ నాయకులు కోట వీరబాబు, నందిగామ ఎన్నికల పరిశీలకులు




కనపర్తి శ్రీనివాసరావు , జన సేన నియోజకవర్గ ఇంఛార్జి తంబలపల్లి



రమాదేవి, బి.జె.పి నాయకులు కే.సీతారామయ్య తో పాటు వేలాదిమంది టి.డి.పి. బి.జె.పి, జన సేన కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## అమరావతి నిర్మాణం అడ్డుకున్న 'జగన్'

జి కొండూరు మీదగా వెళ్లి మైలవరం పట్టణం లోని తహశీల్దార్ కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేశారు. ఈ నామినేషన్ కార్యక్రమంలో ముఖ్య అతిధి గా కేశినేని శివనాథ్ , మాజీ మంత్రి అసెంబ్లీ పార్లమెంట్ ఎన్నికల సమన్వయకర్త దేవినేని ఉమామహేశ్వరరావు కలిసి పాల్గొన్నారు.. కేశినేని శివనాద్ ఈ ర్యాలీ లో పాల్గొనటానికి ముందుగా దేవినేని ఉమా ఇంటికి వెళ్లి ఆయనతో పాటు కలిసి వచ్చారు.. ఎన్నికల ప్రచారం కోసం ఏర్పాటుచేసిన చైతన్య రథం పై వసంత కృష్ణ ప్రసాద్ తో పాటు కేశినేని



శివనాథ్ ప్రజలకు అభివాదం చేస్తూ కార్యకర్తల్లో ఉత్సాహం నింపారు.. ఈ సందర్భంగా శివనాథ్ మాట్లాడుతూ నవరత్నాలు అంటూ నవరత్నాలంటూ నవ మోసాలు చేసిన జగన్ ఫ్యాన్ రెక్కలు విరిచి ఇంటికి పంపించాలని, ముఖ్యమంత్రిగా చంద్రబాబుని అసెంబ్లీ కి పంపించాలని పిలుపునిచ్చారు. పోలవరం పూర్తి కావాలన్నా , అమరావతి నిర్మాణం జరగాలన్న ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి రావాలి చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలని శివనాథ్ చెప్పారు.ప్రచారంలో జనసేన, బిజెపి నాయకులు అక్కల రామ్మోహన్, నూతలపాటి బాల, వసంత కృష్ణ ప్రసాద్ తనయుడు దీమంత్ సాయి తో పాటు తెలుగుదేశం పార్టీ అభిమానులు, కార్యకర్తలు, నాయకులు, బీజేపీ, జనసేన పార్టీ కార్యకర్తలు, నేతలు వేలాదిగా పాల్గొన్నారు.

## 90.05 శాతం ఉత్తీర్ణత

చేసి విద్యార్థులకు అందించామని, అది ఎంతగానో వారికి ఉపకరించిందని డీఈవో వివరించారు. ఈ సందర్భంగా విద్యాశాఖ అధికారులు కలెక్టర్ ను సత్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పదవ తరగతి విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించి నందులకు అధికారులను అభినందించారు. ఇదే స్ఫూర్తిని కొనసాగించాలని రానున్న ఏడాదిలో మరింత ఉత్తమ ఫలితాలు సాధించాలని సూచించారు. ఇందుకోసం ముందు నుంచి ప్రణాళికా బద్ధంగా కృషి చేయాలన్నారు. ఎనిమిదవ, తొమ్మిదవ తరగతి విద్యార్థులపై దృష్టి పెట్టాలని, ఇప్పటినుంచి వారికి కమ్యూనికేషన్ స్కిల్స్ డెవలప్ చేయాలని, ఇంగ్లీష్ స్పీకింగ్, స్మాల్ సెంటెన్సెస్ రాయించడం వంటి కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. తద్వారా పోటీ పరీక్షలలో రాణిస్తారని అన్నారు. ఉప విద్యాశాఖ అధికారులు బి. శేఖర్ సింగ్, ఐ. పద్మారాణి, అసిస్టెంట్ కమిషనర్ ఎగ్జామ్స్ డేవిడ్ రాజు, డి సి ఈ బి సెక్రటరీ షేక్ ఎస్.కె. జాన్ సాహెబ్, ఆప్ కాస్ట్ డిస్టిక్ కోఆర్డినేటర్ ఎం. శ్రీనివాస్, ఎంఈఓ (ఘంటసాల) మోమిన్ పాల్గొన్నారు.

## గద్దె ఎమ్మెల్యే గా హ్యాట్రిక్ సాధించడం ఖాయం!

కేశినేని శివనాథ్ పాల్గొన్నారు. గద్దె రామ్మోహన్ విజయాన్ని కాంక్షిస్తూ ఆయన నివాసంలో కుటుంబ సభ్యులు చేపట్టిన పూజ కార్యక్రమాల్లో గద్దె రామ్మోహన్ , గద్దె అనురాధ లతో పాటు పాల్గొని గద్దె రామ్మోహన్ నామినేషన్ మహోత్సవ కార్యక్రమం ద్విజయంగా జరగాలని కోరుకున్నారు. ఈ సంధ్భరంగా కేశినేని శివ నాథ్ మాట్లాడుతూ తూర్పు నియోజకవర్గంలో అరాచక శక్తులకు, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారికి అండగా ఉండే నాయకులకి ఓటుతో బుద్ధి చెప్పటానికి సిద్దంగా ఉన్నారని తెలిపారు. ఈ ఎన్నికల్లో గద్దె మూడోసారి గెలిచి ఈస్ట్ లో సరికొత్త రికార్డ్ క్రియేట్



చేస్తారని చెప్పారు. ఈ కార్యక్రమం లో నియోజక వర్గ అన్ని డివిజన్ పార్టీ ప్రెసిడెంట్లు,నాయకులతో పాటు బిజెపి జనసేన నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## అమరావతి అనేది ఒక పెద్ద స్కాం

అమరావతి అనేది ఒక పెద్ద స్కాం. విజయవాడ, గుంటూరు జిల్లాలకు చంద్రబాబు ద్రోహి.జగన్ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా అనేక సంస్కరణలు చేస్తున్నారు.

రాష్ట్రంలో పేదల కోసం ఏం చేయాలో అన్నీ చేస్తున్నారు. 18 వేల కోట్లు హెల్త్ మీద జగన్ ఖర్చుపెట్టారు అని అన్నారు ఈ కార్యక్రమంలో విజయవాడ నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి. జగ్గయ్యపేట వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి సామినేని ఉదయభాను తిరువూరు వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి నల్లగట్ల స్వామి దాస్ మైలవరం వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి సన్నాల తిరుపతిరావు విజయవాడ పశ్చిమ నియోజకవర్గం వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి షేక్ ఆసిఫ్, వైసిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.






## మచిలీపట్నం అభివృద్ధి జరగాలంటే కొల్లు రవీంద్రను గెలిపించండి

### రాష్ట్ర టిడిపి నేత ఆళ్ల వెంకట గోపాలకృష్ణారావు

మచిలీపట్నం,మేజర్న్యూస్:మచిలీపట్నం నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే వచ్చే శాసనసభ ఎన్నికల్లో మచిలీపట్నంలో ఎన్డీఏ కూటమి టిడిపి అభ్యర్థి, మాజీమంత్రి, తెలుగుదేశం పార్టీ పోలిట్ బ్యూరో సభ్యులు, తెలుగుదేశం బి.సి ఫెడరేషన్ అధ్యక్షులు కొల్లు రవీంద్రను గెలిపించాల్సిన చారిత్రాత్మక అవసరం నియోజవర్గ ప్రజలపై ఉన్నదని రాష్ట్ర టిడిపి నేత, సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు అన్నారు. రాబోయే శాసనసభ ఎన్నికల్లో మచిలీపట్నం నియోజకవర్గం నుంచి ఎన్డీఏ కూటమి టిడిపి అభ్యర్థి కొల్లు రవీంద్ర ఘనవిజయం సాధించాలని కృష్ణాజిల్లా హనుమాన్ జంక్షన్ లోని ప్రఖ్యాత అభయాంజనేయ స్వామి వారి ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం మచిలీపట్నంలోని ఆయన ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు నేతృత్వంలో కృష్ణా తూర్పుడెల్టా ప్రాజెక్ట్ కమిటీ మాజీ చైర్మన్ గుత్తా శివరామకృష్ణ, డిస్ట్రిబ్యూటరీ కమిటీ మాజీ చైర్మన్ గుండపనేని శ్రీనివాసరావు తదితరులు కలిసి స్వామివారి చిత్రపటాన్ని, శేష వస్త్రాన్ని అందించి దుశ్శాలువతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కృష్ణాజిల్లా తెలుగుదేశం పార్టీ ప్రచార కార్యదర్శి పి.వి.ఫణికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# రైలులో సాధారణ భోగిలను పెంచాలని ఉత్తరాల ఉద్యమం

జగ్గయ్యపేట, ఏప్రిల్ 22, మేజర్ న్యూస్: భారతదేశంలో ప్రతి రైలు నందు,సాధారణ భోగీలు, పెంచాలని ప్రధానమంత్రికి,పోస్ట్ కార్డులు ద్వారా విన్నపములు పంపాలని,సాధారణ భోగీల సాధన సమితి, జాతీయ కన్వీనర్ డాక్టర్ పరికి పండ్ల అశోక్ అన్నారు. అశోక్ మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ , స్వచ్ఛంద సేవా సంస్థల భాగస్వామ్యం పోరం చైర్మన్ పెంటి శ్రీనివాసరావు కోఆర్డినేటర్ గా వ్యవహరిస్తారని తెలిపారు.ప్రతి రైలులో సాధారణ భోగీ ల సంఖ్యను ఐదుకు పెంచాలని ఐదు సాధారణ భోగీల సాధన సమితి డిమాండ్ చేసింది. ఈ మేరకు సాధన సమితి జాతీయ కన్వీనర్ డాక్టర్ పరికిపండ్ల అశోక్ దేశవ్యాప్త ఉద్యమ కార్యక్రమంలో భాగంగా ఈరోజు ప్రారంభించారు. ఐదు సాధారణ భోగీల సాధన కోసం ప్రధాన మంత్రికి దేశవ్యాప్తంగా కోటి ఉత్తరాలు, గాంధీ మార్గంలో ఉద్యమాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. ప్రతిరోజు దేశవ్యాప్తంగా సుమారు 30




కోట్ల మంది రైళ్ల ద్వారా ప్రయాణిస్తున్నట్లు అనధికార అంచనా ఉండగా, ఈ ప్రయాణంలో జనరల్ బోగీల్లో ప్రయాణించే సామాన్యుల పరిస్థితి దయనీయంగా ఆగమ్య గోచరంగా ఉంటుందని, సీట్లు తక్కువగా ఉండటం,బోగీల్లో స్థలం లేకపోవడం, తొక్కిసలాటలు, గాయాలు, కొన్ని సందర్భాల్లో తీవ్ర గాయాలై చిన్నారుల ప్రాణాలు పోయిన సందర్భాలు కూడా ఉన్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ అంశాన్ని భారత దేశంలోని ప్రతి ఒక్కరూ ఒక సామాజిక బాధ్యతగా - టు, ది ప్రైమ్ మినిస్టర్, ప్రైమ్ మినిస్టర్ ఆఫీస్, 152 సౌత్ బ్లాక్, రైసినా హిల్స్ ,న్యూఢిల్లీ-110011. చిరునామాకు మన బాధను, డిమాండ్ ను అభిప్రాయాల్ని తెలుపుతూ ఉత్తరం రాసి పంపాలని అశోక్ కోరారు.

# పెండ్యాల విద్యార్థిని కి 10వ తరగతిలో ప్రథమ స్థానం

## మండలంలో పదవ తరగతి విద్యార్థులు 76% ఉత్తీర్ణత

కంచికచర్ల ఏప్రిల్ 22 మేజర్ న్యూస్ మండలంలో పెండ్యాల జిల్లా పరిషత్ హై స్కూలు విద్యార్థిని వి నాగలక్ష్మి పదవ తరగతిలో 554 మార్కులు సాధించి మండలంలో ప్రథమ స్థానంలో నిలిచిందని ఎంఈఓ బాలాజీ నాయక్ తెలిపారు. సోమవారం ఆయన ఒక ప్రకటన ద్వారా తెలియజేస్తూ ఈ ఏడాది పదవ తరగతి పరీక్షలు 454 మంది విద్యార్థులు హాజరవగా 345 మంది ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు



.మండలం మొత్తం ఉత్తీర్ణత 76 శాతంగా తెలిపారు. కంచికచర్ల జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థులు 126 మందికి గాను 99 మంది ఉత్తీర్ణత సాధించి 79%, పరిటాల జిల్లా పరిషత్ హై స్కూల్ 59 మంది కి గాను 47 మంది ఉత్తీర్ణత సాధించి 80%, గొట్టుముక్కల జిల్లా పరిషత్ హై స్కూల్ నుండి 28 మంది కి గాను 22 మంది ఉత్తీర్ణత సాధించి 79%, మొగులూరు జిల్లా పరిషత్ హై స్కూల్ నుండి 55 మందికి గాను 38 మంది ఉత్తీర్ణత సాధించి 64%, గని ఆతుకూరు జిల్లా పరిషత్ హై స్కూల్ నుండి 29 మంది గాను 25 మంది ఉత్తీర్ణత సాధించే 86%, పెండ్యాల జిల్లా పరిషత్ హై స్కూల్ నుండి 90 మందికి గాను 61 మంది ఉత్తీర్ణత సాధించి 68% ,గండేపల్లి జిల్లా పరిషత్ హై స్కూల్ నుండి 67 మందికి గాను 53 మంది ఉత్తీర్ణత సాధించి 73%, పొందారని ఎంఈఓ తెలిపారు.

# ప్రతిఒక్కరు చెట్లను పెంచి పర్యావరణాన్ని కాపాడాలి

**ఉస్మాన్ బాషా**

మచిలీపట్నం, మేజర్‌న్యూస్ : ప్రతి యేటా ధర్తి దినోత్సవం ఏప్రిల్ 22న ప్రపంచవ్యాప్తంగా జరుపుకుంటారు. పర్యావరణ పరిరక్షణ గురించి ప్రజల్లో అవగాహన కలిగించడమే దీని ముఖ్యోద్దేశం అని సంస్థ అధ్యక్ష్యుడు ఉస్మాన్ బాషా అన్నారు. ఈ సందర్భంగా ఉస్మాన్ బాషా మాట్లాడుతూ పర్యావరణానికి హాని కలిగించే, గ్రహం నాశనానికి దారితీసే కాలుష్యం, గ్లోబల్ వార్మింగ్, చెట్లు నరికేవేతపై ప్రజల్లో అవగాహన అవసరమని సంస్థ అధ్యక్ష్యుడు ఉస్మాన్ భాషా అన్నారు. తరతరాలకు సరిపడా ఆస్తులు సంపాదిస్తున్నారు గానీ భావితరాలకు అవసరమైన




చెట్లు పర్యావరణాన్ని అతి విలువైన వృక్ష సంపాదను సంపాదించలేకపోతున్నారు. కావున ప్రతిఒక్కరు చెట్లను పెంచి పర్యావరణాన్ని కాపాడాలని సహాయసభ్యులు ఆకాన్షించారు. ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షుడు ఉస్మాన్ భాషా, మీడియా విభాగం చైర్మన్ కాగిత సాంబశివరావు, పోరంకి స్టేట్ బ్యాంకు మేనేజర్ గుడివాడ రాజశేఖర్, మహిళ విభాగం అధ్యక్షురాలు కోన వెంకటేశ్వరమ్మ, కార్యదర్శి నూర్జహాన్, కోశాదికారి మాజేటి లక్ష్మీకాంతం, సుధబత్తుల లక్ష్మి, టీ.శాంతి రాణి, ఖాజా తదితరులు పాల్గొన్నారు.

# స్వామి వారి ప్రతిష్ట మహెూత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్సీ

చందర్లపాడు, ఏప్రిల్ 22, మేజర్ న్యూస్: మండలంలోని కాంద్రపాడు గ్రామంలో స్వస్తిశ్రీ చాంద్రమానేన శ్రీ క్రోధి నామ సంవత్సర చైత్ర శుద్ధ చతుర్దశీ సోమవారం నాడు నిర్వహించిన శ్రీ రాజరాజేశ్వరి సమేత పంచముఖేశ్వర స్వామి వారి దేవస్థానం ఆవరణలో శ్రీ విజయ గణపతి, మూషిక వాహన, శీతలదేవి (బొడ్రాయి), గ్రామ దేవత ముత్యాలమ్మ, పోతురాజు, తూర్పు రాజగోపుర, శిఖర ప్రతిష్ట, బలిపీఠం ప్రతిష్ట పూజ మహెూత్సవాలలో శాసనమండలి సభ్యులు డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ముందుగా



గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్సీ కి ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక పార్టీ



నాయకులు ఘన స్వాగతం పలికి ఆలయంలో ప్రత్యేక పూజలు చేయించారు.అనంతరం ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ ని స్వామివారి శేష వస్త్రంతో సత్కరించిన ఆలయ పండితులు వేదాశ్వీర్వచనాలు అందజేశారు. కమిటీ సభ్యులు శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీకి పెరుగుతున్న కాపు సామాజిక వర్గం మద్దతు

మచిలీపట్నం, మేజర్‌న్యూస్ : కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి కొల్లు రవీంద్ర సమక్షంలో టీడీపీలో చేరిన ప్రముఖ కాపు నేత, దివంగత చిలంకుర్తి అంబులు



సోదరుడి కుమారుడు చలమలశెట్టి ఆదికిరణ్. గతంలో కాంగ్రెస్ పార్టీ నుండి మచిలీపట్నం ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసిన ఆదికిరణ్ మచిలీపట్నంలో కొల్లు రవీంద్ర నాయకత్వానికి ఆకర్షితులై టీడీపీలో చేరారు.

# మండుటెండలో పాదరక్షలు వితరణ

మచిలీపట్నం, మేజర్‌న్యూస్ : కుతాని వెంకట వర ప్రసాద్, సుశీల దంపతుల వివాహ వార్షికోత్సవం సందర్భంగా 40 జతల పాదరక్షలను రోడ్డు పక్కన ఉండే నిరాశ్రయులకు పంచమని వారి మనవడు బండారు వరుణ్ నాయుడు



మచిలీపట్నం మైత్రి ఫౌండేషన్ కి అందించారు. ఈ సందర్భంగా మండుటెండలో మధ్యాహ్నం వాటిని పేదవారికి పంచిపెట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యురాలు వక్కంటి రమాదేవి పాల్గొన్నారు.

# అక్రమంగా మట్టి తరలిస్తున్న ట్రాక్టర్లు సీజ్

కృత్తివెన్ను ఏప్రిల్ 22 మేజర్ న్యూస్: మండలంలో అక్రమంగా మట్టి తరలింపు చేస్తున్న సుమారు 6 ట్రాక్టర్లను సోమవారం రెవెన్యూ సిబ్బంది సీజ్ చేశారు. మండల పరిధిలో అక్రమంగా మట్టి ట్రాక్టర్లు మట్టిని తరలిస్తూ పొలాలను స్థలాలుగా మారుస్తున్నారు. అధికారులు అనుమతులు లేకుండా మట్టి తోలకాలు నిర్వహిస్తే చర్యలు తీసుకుంటామని చెబుతున్నప్పటికీ మట్టి నిర్వాహకులు ఎక్కడ తగ్గడం లేదు. మట్టి తోలకాలు నిర్వహించడమే కాకుండా భూములను చెరువులుగా మారుస్తూ ఆ మట్టిని అమ్ముకుంటూ భారీ వ్యాపారం చేస్తున్నారు. ఇంత జరుగుతున్న అధికారులు మాత్రం తుతూ మంత్రంగానే చర్యలు చేపట్టడం చూస్తుంటే పలు అనుమానాలకు తావిస్తుందని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు.




# టెన్త్ ఫలితాలలో శ్రీ చైతన్య ప్రభంజనం

నందిగామ, ఏప్రిల్ 22, మేజర్ న్యూస్: పదవ తరగతి పరీక్ష ఫలితాలలో శ్రీ చైతన్య ప్రభంజనం సృష్టించింది.దాట్ల అక్షిత 589 మార్కులు,585 దాటిన విద్యార్థులు 5 మంది,580 దాటిన విద్యార్థులు 15 మంది550 మార్కులు దాటి 60 మంది పాసయ్యారు.500 మార్కులు దాటిన వారు 93 సాధించారు.శ్రీ చైతన్య స్కూల్ విద్యార్థులు 139 మంది పదో తరగతి పరీక్షలు రాశారు 139 మంది పాసయ్యారు139 మంది విద్యార్థులు పరీక్షలు వ్రాయగా 139 విద్యార్థులు పాసైన ఏకైక విద్యాసంస్థ శ్రీ చైతన్య స్కూల్ అన్నారు.పదవ తరగతి ఫలితాల్లో అద్భుతంగా ఫలితాలు రావడంతో స్వీట్లు పంచుకొని శ్రీ చైతన్య స్కూల్ ముందు బాణాసంచా కాల్చి స్కూల్ ప్రిన్సిపాల్ టీచర్స్ విద్యార్థినీ విద్యార్థులు సంబరాలు చేసుకున్నారు.మరోసారి శ్రీ చైతన్య విద్యార్థులకు ఎదురులేదని ఫలితాలు ఏదైనా శ్రీ చైతన్య టాప్ అని ప్రిన్సిపల్ ప్రదీప్ తెలిపారు.నందిగామ సర్కిల్లో పదోతరగతి ఫలితాల్లో బెస్ట్ యావరేజ్ కూడా శ్రీ చైతన్య స్కూల్ అని ప్రిన్సిపల్ తెలిపారు.



## డాక్టర్ సింహాద్రి చంద్రశేఖరరావు నామినేషన్

మచిలీపట్నం, మేజర్‌న్యూస్ : మచిలీపట్నం పార్లమెంటు స్థానానికి వైఎస్ఆర్సిపి తరఫున డాక్టర్ సింహాద్రి చంద్రశేఖరరావు అవనిగడ్డ నుండి భారీ ర్యాలీగా మచిలీపట్నం కలెక్టరేట్ నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారి



మరియు జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ కి వారి చాంబర్లో అందజేశారు.

### తెలుగు యువత ఆధ్వర్యంలో
## సౌమ్యకు కత్తి డోలు అందజేత

నందిగామ, ఏప్రిల్ 22, మేజర్ న్యూస్: కూటమి ఉమ్మడి అభ్యర్థి శ్రీమతి తంగిరాల సౌమ్య నామినేషన్ ర్యాలీ కార్యక్రమంలో గాంధీ సెంటర్ నందు



తెలుగు యువత ఆధ్వర్యంలో రాష్ట్ర అధికార ప్రతినిధి సజ్జ అజయ్, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు చింతొటి మౌళి సౌమ్యకు విజయానికి చూచిక గా కత్తి డోలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. తెలుగు యువత ఆధ్వర్యంలో పట్టణ పురవీధుల్లో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా అజయ్ కుమార్ మాట్లాడుతూ సంక్షేమ, అభివృద్ధి, విద్యార్థుల భవిష్యత్తు తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని, రాష్ట్ర భవిష్యత్తుకు చంద్రబాబు దిశా నిర్దేశం అవసరమై తెలిపారు. రాష్ట్ర ప్రజలు, ముఖ్యంగా యువత తెలుగుదేశం పార్టీ వైపు చూస్తున్నారని రాష్ట్రంలో కూటమి ఎమ్మెల్యేలు భారీగా గెలుస్తారని,తంగిరాల సౌమ్య భారీ మెజారిటీతో గెలుస్తుందని తెలిపారు.

## టిడిపిని వీడి వైసీపీ లోకి 9 కుటుంబాలు చేరిక

జగ్గయ్యపేట, ఏప్రిల్ 22, మండలంలోని గండ్రాయి గ్రామ సీనియర్ నాయకులు కనపర్తి శేషగిరిరావు ఆధ్వర్యంలో 9 కుటుంబాలు తెలుగుదేశం పార్టీని వీడి యువ నాయకులు సామినేని వెంకటకృష్ణ ప్రసాద్ బాబు సమక్షంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. ఈ సందర్భంగా వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. అమరబోయిన సత్యనారాయణ, కొరివి హరికృష్ణ, నాగాటి ఈశ్వర్, సాధనాల చిన్న సైదులు, కర్నే కృష్ణ, కొరివి నాగరాజు, కొరివి ఉపేందర్, గోని శ్రీరామమూర్తి, నాగాటి బ్రహ్మం తదితరులు పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ప్రసాద్ బాబు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చేస్తున్న సంక్షేమం అభివృద్ధి చూసి టిడిపి నుండి వైసీపీలోకి పెద్ద ఎత్తున చేరుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బూర్లు మేరీ, గ్రామ పార్టీ అధ్యక్షులు కనపర్తి ప్రసాద్, నాయకులు కొరివి శ్రీను, కొరివి రమేష్, లింగన్న బోయిన లక్ష్మయ్య, గోపు అంజి తదితరులు పాల్గొన్నారు.



# అభివృద్ధి సంక్షేమం వైసీపీ పార్టీతోనే సాధ్యం

**ఎమ్మెల్యే జగన్ మోహన్ రావు**

నందిగామ, ఏప్రిల్ 22,మేజర్ న్యూస్: పట్టణంలో రైతు పేట, ఏరియాలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి ప్రతి గడపకు తిరుగుతూ,ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జగనన్న పాలనలోఎమ్మెల్యేగా నా ఐదేళ్ల పదవీకాలంలో నియోజకవర్గాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేశా, ముఖ్యంగా గత నందిగామను - ప్రస్తుత నందిగామను పోల్చుకుంటే ఎంత



అభివృద్ధి జరిగిందో స్పష్టంగా కనబడుతుంది.నందిగామకు రెవిన్యూ డివిజన్ సాధించాం.. ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఏర్పాటు, వంద పడకల ఆసుపత్రి మంజూరు, రూ. 1.30 కోట్లతో శివాలయం అభివృద్ధి పనులకు శంకుస్థాపన, కేంద్రీయ విద్యాలయం మంజూరు, నగర పంచాయతీ నుండి మున్సిపాలిటీగా అప్ గ్రేడేషన్, అనాసాగరం- డివిఆర్ కాలనీలలో వైయస్సార్ హెల్త్ క్లినిక్



లను ఏర్పాటు చేసాము.బాబు జగ్జీవన్ రామ్ భవనాన్ని అత్యాధునికంగా అభివృద్ధి చేశాం,నిరుపేదల సొంతింటి కల సాకారం చేసే విధంగా పట్టణ పరిధిలో 3 లే అవుట్లలో ఇల్లు లేని పేదలకు 2250 మందికి ఉచితంగా ఇళ్ల పట్టాలు అందజేశాం.. నాడు -నేడు ద్వారా ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేశాం అన్నారు.నాకు ఓటేయండి మీకు మంచి చేస్తాను అని.. గత రాజకీయ పార్టీల నాయకుల మాదిరిగా కాకుండా నేను మీకు మంచి చేశాను, చేస్తూనే ఉంటాను.నేను మీకు మంచి చేశాను అని పూర్తిగా నమ్మితేనే నన్ను ఆశీర్వదించండి అని కోరుతున్నాం అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# అబద్ధం అంటే జగన్..నమ్మకం అంటే చంద్రబాబు

**-కేశినేని జానకి లక్ష్మీ**

**-29వ డివిజన్ లో ఇంటింటికి ఎన్నికల ప్రచారం**

విజయవాడ: జగన్ అబద్దాలు, డ్రామాలను ప్రజలు నమ్మటానికి సిద్ధంగా లేరు..రాష్ట్ర ప్రజలందరూ చంద్రబాబు పై నమ్మకం



పెట్టుకున్నారని కేశినేని జానకి లక్ష్మీ అన్నారు. బిజెపి జనసేన బలపరిచిన టి.డి.పి. విజయవాడ పార్లమెంట్ అభ్యర్థి కేశినేని శివ నాథ్, టిడిపి సెంట్రల్ ఎమ్మెల్యే అభ్యర్థి ఉమామహేశ్వరరావు



విజయాన్ని కాంక్షిస్తూ సోమవారం 29వ డివిజన్లో కేశినేని జానకి లక్ష్మీ, బోండా సుజాత కలిసి ఇంటికి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి సూపర్ సిక్స్ పథకాలను వివరించారు. 29 డివిజన్ లో మధురానగర్ పప్పుల్లు మిల్లు నుంచి మొదలు పెట్టిన ఈ ఎన్నికల ప్రచారం గాంధీ వీధి, అయ్యప్ప వీధి, ఎన్.సి.సి బిల్డింగ్ రోడ్డు, రమా దేవి స్కూల్, తుంగం కోటేశ్వర రావు రోడ్డు లో సాగింది.

ఈ కార్యక్రమం లో డివిజన్ ఇన్చార్జి నెక్కంటి ప్రసాద్ , డివిజన్ ప్రెసిడెంట్ %ాా ు =%, సెక్రటరీ సూరి, అంగిరేకుల వెంకట రాంబాబు, వెంకన్న, అరవింద్, ప్రసాద్, రత్తయ్య , సత్యనారాయణ,పైడి రాజు, కొండల రావు , జయరాం,రాజీ,రేణుకా, ఝాన్సీ, జనసేన పార్టీ



ప్రెసిడెంట్ కెంబురి కృష్ణ, భవాని, రమణ పాల్గొన్నారు.

### రాష్ట్ర ప్రయోజనాలు కాపాడే
# ఒకే ఒక్క నాయకుడు చంద్రబాబు

**-కేశినేని జానకి లక్ష్మీ**

**-25వ డివిజన్ లో ఇంటింటికి ఎన్నికల ప్రచారం**

విజయవాడ : జగన్ పాలనలో రాష్ట్ర ప్రజలు ఎన్నో ఇబ్బందులకి గురి



కావటంతోపాటు, ఎన్నో విధాలు గా ఉపాధి లేక, ఆర్థికంగా అటుపోట్లు ఎదుర్కొన్నారు. రాష్ట్రాభివృద్ధితో పాటు , రాష్ట్ర ప్రజల ప్రయోజనాలను కాపాడగలిగే నాయకుడు చంద్రబాబు ఒక్కడేనని కేశినేని జానకి లక్ష్మీ అన్నారు. బిజెపి, జనసేన బలపరిచిన టిడిపి విజయవాడ పార్లమెంట్ అభ్యర్థి కేశినేని శివనాథ్, సెంట్రల్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బొండా ఉమామహేశ్వరరావు విజయాన్ని కాంక్షిస్తూ సోమవారం సాయంత్రం 25వ డివిజన్ కాలువ ఒడ్డు ప్రాంతంలో ఇంటింటికి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్మిక పురంలోని కరెంట్ ఆఫీస్ నుంచి పలు వీధుల్లో ఈ ప్రచారం సాగింది.ఇంటింటికి వెళ్లి ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తెలుగుదేశం పార్టీ అమలు చేయబోయే సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టి.ఎన్.టి.యు.సి రాష్ట్ర అధ్యక్షుడు గొట్టుముక్కల రఘురామరాజు, డివిజన్ అధ్యక్షుడు మాచర్ల గోపి, ఇన్ చార్జ్ సుబ్బారావు, మాచర్ల పావని, ఆంజనేయులు, దుర్గారావు, సామ్రాజ్యం, జనసేన డివిజన్ నాయకులు శ్రీనివాస్ తో పాటు టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అంతా పసుపు మయం

### సౌమ్య నామినేషన్లకు భారీగా తరలి వెళ్ళిన పార్టీ శ్రేణులు

కంచికచర్ల ఏప్రిల్ 22 మేజర్ న్యూస్ ఎన్డీఏ కూటమి బలపరిచిన అభ్యర్థి ని తంగిరాల సౌమ్య నామినేషన్ కార్యక్రమానికి తెలుగుదేశం జనసేన బిజెపి



పార్టీ కార్యకర్తలు నాయకులు భారీగా తరలి వెళ్లారు .సోమవారం ఉదయం కంచిక చర్ల పసుపు మయంగా మారింది. చుట్టుపక్కల గ్రామాల నుండి తెదేపా జనసేన కార్యకర్తలు నాయకులు భారీ ర్యాలీలతో కంచికచర్ల కు తరలివచ్చారు. పలు గ్రామాల నుంచి తరలివచ్చిన తేదేపా జనసేన బిజెపి



కార్యకర్త నాయకులకు స్థానిక నెహ్రూ సెంటర్లో టిడిపి మండల పార్టీ అధ్యక్షులు కోగంటి బాబు జండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా స్థానిక అరుంధతి కాలనీ, పెండ్యాల గ్రామం తెదేపా నాయకులు కార్యకర్తలు నిర్వహించిన బైక్ అండ్ బుల్లెట్ ర్యాలీ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమానికి కోగంటి బాబు, నన్నపనేని లక్ష్మీనారాయణ ,గుత్త రత్నం,గుర్రం రామకృష్ణ ,తాడపనేని లక్ష్మణరావు ,గోగినేని అమర్నాథ్, గుత్తా ఓంకార్, గూడవల్లి గణేష్, టౌన్ పార్టీ అధ్యక్షులు వేమా వెంకట్రావు,



అల్లాడి కోటేశ్వరరావు,నన్నపనేని సీతారామరాజు, నన్నపనేని సాంబశివరావు ,మాగంటి అబ్బాయి, నెమలిపురి గాంధీ, తోట ఓంకార్, నాయనా సతీష్ ,మాగంటి బాబు, మాగంటి చిన్న పుల్లారావు, డాక్టర్ వీరస్వామి ,పరిటాల శివకుమార్, నన్నపనేని బాబు, శేషం కనకరత్నం, నగరికంటి ఏసోబు,



కొండూరు శరత్ కుమార్ ,తోటకూరదుర్గ ,నల్ల నాగుల అరుణ, బాణావాత్ త్రివేణి ,సైదులు, రొంపిచర్ల శ్యాము ,బర్రె వాసు, బర్రె శంకర్రావు ,మేడిది శ్రీనివాసరావు, షేక్ రఫీ, షేక్ మస్తాన్, షేక్ మున్ని, షేక్ ఇమాంబి ,పఠాన్బాజీఖాన్, కేబుల్ ప్రసాద్, ఇమ్రాన్, నాగవరపు స్వామి, తోట మల్లేశ్వరరావు ,బుద్ధి సురేష్ తదితర నాయకులు కార్యకర్తలు ముందుండి భారీ ర్యాలీతో నందిగామ చేరారు.

ఫోటోరైటప్: 22ఎంటిఎం2

### 24న వల్లభనేని బాలసౌరి,కొల్లు రవీంద్ర నామినేషన్

మచిలీపట్నం, మేజర్న్యూస్ : మచిలీపట్నం పార్లమెంట్ ,అసెంబ్లీ బిజెపి తెలుగుదేశం బలపరిచిన జనసేన ఎంపి అభ్యర్థి వల్లభనేని బాలసౌరి, బిజెపి జనసేన బలపరిచిన తెలుగుదేశం అసెంబ్లీ అభ్యర్థి కొల్లు రవీంద్ర నామినేషన్ మహోత్సవం ఈ నెల 24 బుధవారం ఉదయం 8 గంటలకు సుల్తానగరం ఆంజనేయస్వామి గుడి వద్ద నుండి గొప్ప ఊరేగింపుగా బయలుదేరును కావున బిజెపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని వారి నామినేషన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పంతం వెంకట గజేంద్ర రావు పిలుపునిచ్చారు.



### ఎన్టీఆర్ కళావేదికకు మరమ్మత్తులు

చల్లపల్లి, మేజర్ న్యూస్ ఏప్రిల్ చల్లపల్లి ఎన్టీఆర్ పార్కులోని ఎన్టీఆర్ కళావేదికకు కళావేదిక నిర్మాణ దాత, ప్రముఖ కళాకారుడు బోలెం రామారావు మరమ్మత్తులు చేపట్టారు. కళావేదిక ఫ్లాట్ ఫాం ఫ్లోరింగ్ దెబ్బతినటంతో



డ్రిల్లింగ్ చేసి పై పెచ్చులు తొలగించిన అనంతరం రెండంగుళాల మేర ఫ్లోరింగ్ వేయించారు. మంగళవారంతో పనులు పూర్తవుతాయని దాత రామారావు తెలిపారు.

### ఉదయభాను నామినేషన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

జగ్గయ్యపేట, ఏప్రిల్ 22, మేజర్ న్యూస్: జగ్గయ్యపేట నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శాసనసభ అభ్యర్థిగా ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను ఈనెల 24వ తేదీ బుధవారం మధ్యాహ్నం 3గంటలకు తాసిల్దార్ కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేయనున్నారని ఉదయభాను స్వగృహం



నుండి భారీ ర్యాలీతో నామినేషన్ కార్యక్రమానికి బయలుదేరతారని, తదనంతరం పాత మున్సిపల్ సెంటర్లో భారీ బహిరంగసభ నిర్వహిస్తున్నట్లు వైసీపీ పట్టణ అధ్యక్షులు ఆకుల శ్రీకాంత్ బాజీ, పట్టణ యువజన వైసిపి అధ్యక్షులు ఆవాల భవాని ప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గ వ్యాప్తంగా వైసిపి పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు వేలాదిగా పాల్గొని ఉదయభాను కు తమ ఆశీస్సులు అందించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు కుందవరపు సుబ్బారావు, రాధాకృష్ణ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

### నాని సమక్షంలో వైసిపిలో 100 మంది యువకుల చేరిక

గుడివాడ,మేజర్ న్యూస్: శాసనసభ్యులు కొడాలి నాని సమక్షంలో సోమవారం వైఎస్ఆర్సిపిలో 100మంది యువకులు చేరారు. 22,26 వార్డులకు చెందిన యువకులకు ఎంఎల్ఏ నాని వైసిపి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదవర్గాలకు ఆరోగ్య భద్రత కల్పించడం నాణ్యమైన విద్య అందించడం, ఆర్థిక ప్రగతి సహాయం చేసే విషయాల్లో సియం జగన్ రాజీ పడర్నారు. చంద్రబాబులా ఎన్నికల కోసం ఒకటి చెప్పి తరువాత మరొకటి చేసే నాయకుడు జగన్మోహనరెడ్డి కాదన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# కూటమి ప్రభుత్వంతోనే రాష్ట్రానికి పూర్వ వైభవం

**-కేశినేని వెంకట్**

**-56వ డివిజన్ లో ఇంటింటికి ఎన్నికల ప్రచారం**

విజయవాడ : 2014లో చంద్రబాబు నాయుడు పై నమ్మకంతో అమరావతి రైతులు రాజధాని కోసం భూములిచ్చారు. మూడు రాజధానులంటూ ఈ ప్రభుత్వం ఆ భూములిచ్చిన రైతులను తీవ్రంగా ఇబ్బంది పెడుతోంది. రాబోయే ఎన్డీయే ప్రభుత్వంలో చంద్రబాబు నాయకత్వంలోనే రాష్ట్రానికి తిరిగి పూర్వ వైభవం వస్తుందని యువనాయకుడు కేశినేని వెంకట్ అన్నారు. పశ్చిమ నియోజకవర్గం 56 డివిజన్ లో సోమవారం బిజెపి,జనసేన బలపరిచిన టిడిపి విజయవాడ పార్లమెంట్ అభ్యర్థి కేశినేని శివనాథ్, బిజెపి పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి సుజనా చౌదరి విజయాన్ని కాంక్షిస్తూ ఇంటింటికి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రతి ఇంటికి వెళ్లి సూపర్ సిక్స్ పథకాలు వివరించారు. చంద్రబాబు ముఖ్యమంత్రి అయితే ప్రజల



కష్టాలన్నింటినీ తీరుస్తారని తెలియజేశారు. ఈ ఎన్నికల ప్రచారం ఓల్డ్ ఆర్.ఆర్.పేట బ్రిడ్జ్ డౌన్ నుంచి ఓల్డ్ ఆర్ ఆర్ పేట సాయిబాబా గుడి వరకు సాగింది. వెస్ట్ అసెంబ్లీ సెగ్మెంట్ కి పోటీ చేస్తున్న సుజనా చౌదరికి కమలం గుర్తు పై, విజయవాడ పార్లమెంట్ సెగ్మెంట్ కి టిడిపి అభ్యర్థిగా పోటీచేస్తున్న కేశినేని శివనాథ్ కి సైకిల్ గుర్తు పై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కేశినేని వెంకట్ నిర్వహించిన ఎన్నికల ప్రచారానికి



56వ డివిజన్ లో మంచి స్పందన వచ్చింది. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఈశ్వర్, శ్యామ్, వెంకట్ రావు, పుల్లయ్య, సాయి, జనసేన మహిళ నాయకురాలు దేవిక తో పాటు టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# ఎన్డీఏ ప్రభుత్వం తోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం:కేశినేని శ్రీదేవి

## 41వ డివిజన్ లో ఇంటింటికి ఎన్నికల ప్రచారం

విజయవాడ: బిజెపి జనసేన బలపరిచిన టిడిపి విజయవాడ పార్లమెంట్ అభ్యర్థి కేశినేని శివనాథ్ , టిడిపి జనసేన బలపరిచిన బిజెపి పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి సుజనా చౌదరి విజయాన్ని కాంక్షిస్తూ కేశినేని శివనాథ్ సోదరి కేశినేని శ్రీదేవి సోమవారం పశ్చిమ నియోజకవర్గ 41 డివిజన్లో ఇంటింటికి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారం



భవానిపురం హజరత్ సయ్యద్ గాలిబ్ షహీద్ దర్గా నుంచి మొదలైన ఈ ప్రచారం రంగూన్ సాహెబ్ వీధి తో పాటు ఆ ప్రాంతం మొత్తం సాగింది . కేశినేని శ్రీదేవి ఇంటింటికి వెళ్లి జగన్ చేస్తున్న మోసాలు, ఆడుతున్న డ్రామాలు



వివరించడంతోపాటు , చంద్రబాబు అధికారంలోకి రాగానే అందించబోయే సంక్షేమ పథకాల గురించి తెలియజేశారు. జగన్ నిలిపివేసిన అభివృద్ధి ఆంధ్రప్రదేశ్లో తిరిగి కొనసాగాలంటే ఎన్డీఏ కూటమి అధికారంలోకి రావాలని ... అందుకు ప్రజలంతా మద్దతు ఇచ్చి గెలిపించాలని కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో డివిజన్ ప్రెసిడెంట్ నాగేశ్వరరావు , రాష్ట్ర మైనారిటీ సెల్ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ ఫ తావుల్లా, రాష్ట్ర తెలుగు మహిళా సంఘం ఉపాధ్యక్షురాలు షేక్ ఆషా ,సుభాని లతో పాటు టిడిపి బిజెపి జనసేన నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



---

### వైఎస్ఆర్సిపి పార్లమెంట్ అభ్యర్థిగా
## డాక్టర్ సింహాద్రి చంద్రశేఖర్ నామినేషన్

మచిలీపట్నం, మేజర్న్యూస్ : జిల్లా మచిలీపట్నం పార్లమెంట్ నియోజకవర్గానికి వైఎస్ఆర్సిపి అభ్యర్థిగా డాక్టర్, సింహాద్రి చంద్రశేఖర్ సోమవారం మచిలీపట్నం కలెక్టర్ కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేశారు. అనంతరం శాసనసభ్యులు పేర్ని నాని మాట్లాడుతూ వైద్యరంగంలో విశిష్ట అనుభవం కలిగిన వ్యక్తి పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేయడం చాలా



గర్వకారణం అన్నారు. వైద్య రంగంలో అనుభవం కలిగిన వ్యక్తి రాజకీయ, వైద్య రంగమైన సేవగా భావించి మన పార్లమెంటుకు పోటీ చేయడం ఆయన్ని మనం గెలిపించాలి అన్నారు. పార్లమెంట్ అభ్యర్థిగా సింహాద్రి చంద్రశేఖర్ తో పాటు జిల్లాలో అసెంబ్లీ అభ్యర్థులు అఖండ మెజార్టీతో గెలవడం ఖాయమని పేర్ని నాని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కైలే అనిల్, సింహాద్రి రమేష్, పెడన అసెంబ్లీ అభ్యర్థి ఉప్పాల రాము, మచిలీపట్నం పార్లమెంట్ అభ్యర్థి, సింహాద్రి చంద్రశేఖర్ పాల్గొన్నారు.

## బీసీ నేత దారం నరసింహారావు టిడిపిలో చేరిక

గుడివాడ, మేజర్ న్యూస్: గుడివాడ వైఎస్ఆర్సిపి కీలకనేత, అసెంబ్లీ నియోజకవర్గం అధ్యక్షులు దారం నరసింహ రావు సోమవారం టిడిపి అభ్యర్థి వెనిగండ్ల రాము సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వెనిగండ్ల రాము మాట్లాడు తూ టిడిపి కార్యాలయ ప్రజావేదికలో రాము మాట్లాడుతూ ఎన్డీవో కూటమిఅధికారంలోకి వచ్చిన వెంటనే గుడివాడ తో పాటు మూడు మండలా ల్లోను బిసి కమ్యూనిటీ హాల్స్ నిర్మిస్తామని హామి ఇచ్చారు. టిడిపిలో చేరిన దారం నరసింహారావు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం బిసిలను అన్ని విధాలుగా మోసగిస్తూ వారి అభివృద్ధిని కుంటుపడేలా చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి పిన్నమనేని వెంకటేశ్వరరావు, మాజీ ఎంఎల్ఎ రావి వెంకటేశ్వరరావు, మున్సిపల్ మాజీ ఛైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, అర్బన్ బ్యాంక్ ఛైర్మన్ పిన్నమనేని బాబ్జీ తదితరులు నరసింహారావుతో పాటు మరోనేత కర్నాటి రాంబాబుకు పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. నాని ఓటమికి తీవ్రంగా కృషిచేస్తామని చేరిక నేతలు పేర్కొన్నారు.



# గుడివాడలో అధికార పార్టీకి మరో ఎదురుదెబ్బ

### 12 వార్డు వైసిపి మైనార్టీ కార్యకర్తలు టిడిపి అభ్యర్థి వెనిగండ్ల రాము సమక్షంలో టిడిపిలో చేరిక

గుడివాడ, మేజర్ న్యూస్:యువనేత షేక్ షబ్బీర్ నేతృత్వంలో 80మంది యువత, మైనార్టీ పెద్దలు, మహిళలు సోమవారం టిడిపిలో చేరారు. వీరికి పార్టీ కండువాలు కప్పి టీడీపీ అభ్యర్థి వెనిగండ్ల రాము టిడిపిలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వెనిగండ్ల రాము మాట్లాడుతూ గుడివాడ నియోజకవర్గంలో తనకు మద్దతుగా నిరుస్తున్న ముస్లిం సోదర సోదరీమణులకు శిరస్సు వంచి నమస్కరిస్తున్నానన్నారు. తమ సాంప్రదాయం ప్రకారం రాముకు ఆశీస్సులు అందజేసిన మైనార్టీ మహిళమ్మ తల్లులు: గుడివాడకు మంచి చేయడంలో భాగస్వామ్యం అవ్వడం కోసం పెద్ద ఎత్తున మహిళలు ముందుకు రావడం ప్రజల్లో చైతన్యానికి నిదర్శనమని చెప్పారు. ఈ కార్యక్రమంలో పట్టణ టిడిపి అధ్యక్షుడు దింట్యాల రాంబాబు, టిడిపి నాయకులు లింగం ప్రసాద్ ,డాక్టర్ రామారావు, షేక్ ఇబ్రహీం, షేక్ జాని షరీఫ్, షేక్ రఫీ,మహమ్మద్ రఫీ,షేక్ జీలానీ,ఎండీ హాజీ అహ్మద్,ఎండీ అన్సార్ ,సయ్యద్ జబీన్, జయ ప్రకాష్ ,మహేష్,మల్లికా బేగం,షేక్ ఆశా పాల్గొన్నారు. యువ నేత షేక్ షబ్బీర్ నేతృత్వంలో జాహీద్ బేగం, షేక్ కజం, షేక్ అలి, షేక్ జరీనా బేగం, షేక్ షంషాద్, షేక్ దిల్షాద్, షేక్ కాబిదా, షేక్ ఉమ్మాని, షేక్ హాఫిజా, షేక్ సారా, షేక్ మాంటి, షేక్ షమీం, షేక్ రషీద్, షేక్ షహనాజ్,మహ్మద్ రివానా,షేక్ నూరున్నీసా,మహ్మద్ షకీలా,అబ్దుల్



అఫ్రిద్,షేక్ రిజ్వాన్,షేక్ షరీఫ్,షేక్ రషీద్,ఎండీ ఇంతియాజ్ ,షేక్ హన్నా,షేక్ రిజ్వాన్, తదితర 80 మంది మైనార్టీ యువత, మహిళలు తెలుగుదేశం పార్టీలో చేరిన వారిలో ఉన్నారు.

---

# వసంత ర్యాలీలో
# తెలుగు తమ్ముళ్ల నినాదాలు

**-మూలపాడు గ్రామం నుండి ర్యాలీగా బయలుదేరిన టిడిపి శ్రేణులు.**

**-టిడిపి నేత మూరకొండ నాగేశ్వరరావు ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహణ**

విజయవాడ : పసుపు సైనికుల నినాదాలతో మైలవరం గడ్డ మరోసారి దద్దరిల్లింది. కూటమి అభ్యర్థి నామినేషన్ కార్యక్రమం సందర్భంగా మూలపాడు నుంచి మైలవరం వరకు జన ప్రవాహంతో కిక్కిరిసి పోయింది. నియోజకవర్గ నలుమూలల నుండి పెద్ద ఎత్తున హాజరయిన టిడిపి శ్రేణులు భారీ ర్యాలీ ప్రదర్శన నిర్వహించారు. అశేష అభిమానుల జన సమూహం నడుమ కూటమి అభ్యర్థి ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్ టిడిపి అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు. మొదట కాచవరం నుండి ప్రారంభమైన వసంత ర్యాలీ ప్రదర్శన మైలవరం వరకు కొనసాగింది. మూలపాడు గ్రామ టిడిపి నేతల ఆధ్వర్యంలో జరిగిన ర్యాలీ ప్రదర్శన లో భాగంగా వసంతను భారీ గజమాలతో సత్కరించి భారీ బైక్ ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భారీ నీటిపారుదల శాఖ మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు, ఎంపీ అభ్యర్థి కేసినేని శివనాథ్, (చిన్ని) తదితరులు పాల్గొన్నారు.

# చల్లపల్లి మండలంలో 96శాతం ఉత్తీర్ణత

### మండలంలో ప్రథమ స్థానం సాధించిన ఎన్టీఆర్ మోడల్ స్కూల్ విద్యార్థి

చల్లపల్లి, మేజర్ న్యూస్ ఏప్రిల్ పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో చల్లపల్లి మండలం 96 శాతం ఉత్తీర్ణత సాధించింది. మండలంలో మొత్తం 876 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా వారిలో 838 మంది ఉత్తీర్ణత సాధించారు. ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులు 373 మందికి గాను 337 మంది ఉత్తీర్ణులై 90శాతం ఉత్తీర్ణత సాధించగా, ప్రవేటు పాఠశాలల విద్యార్థులు 503 మందికి గాను 501 మంది ఉత్తీర్ణులై 99శాతం ఉత్తీర్ణత సాధించారు. ప్రభుత్వ పాఠశాలల విభాగంలో ఏపీ రెసిడెన్షియల్ గురుకుల పాఠశాలకు చెందిన ఆర్.అంకిత 575 మార్కులు, చల్లపల్లి జిల్లా పరిషత్ హైస్కూలుకు చెందిన షేక్ షహనాజ్ బేగం 566 మార్కులు సాధించారు. ప్రవేట్ పాఠశాలల విభాగంలో ఎన్టీఆర్ మోడల్ స్కూల్ విద్యార్థిని కె.భవజ్ఞ సాయి 597 మార్కులు సాధించి చల్లపల్లి మండలంలో ప్రథమ స్థానం సాధించింది. పదవ తరగతి పరీక్షల్లో ఉత్తీర్ణులైన విద్యార్థినీ, విద్యార్థులకు ఎంపీడీవో ఎన్. నాగలక్ష్మి, ఎమ్మీవోలు జీవన్ బి.గోపాల్, పి.వెంకటేశ్వరరావులు అభినందనలు తెలిపారు.



